**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 17 సెప్టెంబర్, 2022.**

**శాసన సభకు ఉన్న శాసనాధికార హక్కును ఉల్లంఘించింది రాష్ట్ర ప్రభుత్వమే.**
**వివాదాన్ని కొనసాగించకుండా హైకోర్టు తీర్పును గౌరవించాలి.**
**- సిపిఐ(ఎం) విజ్ఞప్తి.**

హైకోర్టు తీర్పుని గౌరవించి రాజధాని వివాదానికి ప్రభుత్వం ముగింపు పలుకుతుందని ప్రజలు ఆశించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆరు మాసాల తర్వాత సుప్రీం కోర్టులో పిటిషన్ వేసి వివాదాన్ని కొనసాగించడం గర్హనీయం. తక్షణం సుప్రీం కోర్టులో పిటిషన్ ఉపసంహరించుకొని అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి నిధులు సాధించాలి.

రాష్ట్ర విభజన తరువాత సుదీర్ఘ చర్చల అనంతరం ఆనాటి శాసన సభ ఏకగ్రీవంగా అమరావతిని రాజధానిగా తీర్మానించింది. నాడు వైసిపి కూడా ఈ నిర్ణయంలో భాగస్వామి. నాటి శాసనసభ నిర్ణయాన్ని గౌరవించకుండా తిరగడోడింది వైసిపి ప్రభుత్వమే. మూడు రాజధానుల చట్టంతో వివాదాన్ని సృష్టించింది వారే. మరలా వారే శాసనసభ అధికారాల గురించి మాట్లాడడం హాస్యాస్పదం.

వికేంద్రీకరణ అంటే రాష్ట్ర ప్రభుత్వ పెత్తనాన్ని గ్రామాలకు విస్తరింప చేయడం కాదు. స్థానిక ప్రభుత్వాలను బలపరచడం. నేడు రాష్ట్రమంతా సర్పంచులు చేస్తున్న ఆందోళన ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోంది. తక్షణం స్థానిక సంస్థలను బలపరిచేందుకు నిధులు మంజూరు చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి